నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023

KARIMNAGAR

పేజీలు : 16
PAGES

# మరోసారి అధినేత

- ఈ నెల 13 నుంచి సీఎం కేసీఆర్ రెండో విడుత ప్రచారం
- 17 నుంచి ఉమ్మడి జిల్లాలో మరో ఏడు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- 7న మంథని, పెద్దపల్లిలో..



బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మరోసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభలకు రానున్నారు. ఈ నెల 13 నుంచి రెండో విడుత ప్రచారానికి శ్రీకారం చుడుతున్న ఆయన, 17వ తేదీ నుంచి ఏడు చోట్ల సభల్లో పాల్గొననున్నారు. 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, 20న మానకొండూర్, 24న రామగుండం, 26న జగిత్యాల, వేములవాడలో సభలకు హాజరుకానున్నారు. కాగా, మొదటి విడుతకు సంబంధించి గత నెల 15న హుస్నాబాద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్లలో హాజరు కాగా, ఈ నెల 7న పెద్దపల్లి, మంథనిలో జరిగే సభలో పాల్గొననున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



కరీంనగర్: 9వ డివిజన్‌లో మంత్రి గంగుల రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన స్థానికులు





హుజూరాబాద్ రూరల్ : ఇందిరానగర్‌లో మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి



చొప్పదండి: వృద్ధురాలికి దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుంకె



..మధ్యపేజీలో

# గడపగడపకూ..

## ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు
- కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ విస్తృత ప్రచారం
- చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- చిగురుమామిడిలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్
- హుజూరాబాద్‌లో పాడి కౌశిక్‌రెడ్డి
- నీరాజనం పడుతున్న జనాలు

బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు అందని విధంగా దూసుకుపోతున్నారు. ఎక్కడ చూసినా జనం నీరాజనం పడుతున్నారు. ఒక పక్క నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటికీ కొన్ని పార్టీలు ఇంకా తమ అభ్యర్థులను కూడా ప్రకటించని పరిస్థితుల్లో ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం జనంలోనే ఉంటూ వారి మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నారు. జిల్లాలోని కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్‌తో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులే కాకుండా వాళ్ల తరఫున కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు కూడా మద్దతు కూడగడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ఆ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)**



చిగురుమామిడి:
నవాబ్‌పేటలో బీఆర్ఎస్ అభ్యర్థి,
ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు బొట్టు పెడుతున్న మహిళ

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- స్వపరిపాలనలో ఆదర్శంగా పల్లెలు
- బీఆర్ఎస్ హయాంలోనే అద్భుత ప్రగతి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే
- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్
- చిగురుమామిడి మండలంలో ప్రచారం

.. 16లో



కరీంనగర్: 9వ డివిజన్ ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, పక్కన మేయర్ సునీల్‌రావు

# భూ కబ్జాదారులు వస్తున్రు.. జాగ్రత్త

ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భూ కబ్జాదారులు వస్తున్నారని, దొంగలకు ఓటేసి ఆగం కావద్దని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. ఈ మేరకు శనివారం ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఉదయం కరీంనగర్‌రూరల్ మండలంలోని చేగుర్తి, నల్లగుంటపల్లి గ్రామాల్లో ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్‌టీయూ అనుబంధ కార్మిక సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సాయంత్రం కరీంనగర్‌లోని 9, 11, 32 డివిజన్లలో ఇంటింటి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ప్రజలు మంత్రికి నీరాజనం పట్టారు. మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఆయాచోట్ల మంత్రి గంగుల ప్రసంగించారు.

**- కార్పొరేషన్/ కరీంనగర్‌రూరల్, నవంబర్ 4**

- జైలుకు వెళ్లొచ్చినోళ్లకే కాంగ్రెస్ టికెట్
- ఆ పార్టీది టికెట్లు, బీఫాంలు అమ్ముకునే సంస్కృతి
- దొంగలకు ఓటెయద్దు.. ఆగం కావద్దు
- ఆంధ్రుల కోసం కాంగ్రెస్, బీజేపీ ఏకమవుతున్నయ్
- మనమంతా అప్రమత్తంగా ఉండాలి
- ఎంపీ మీ గ్రామానికి ఒక్కసారైనా వచ్చిండా..?
- నయా పైసా అభివృద్ధి అయినా చేసిండా..?
- సీఎం కేసీఆర్ పాలనలో ఆదర్శంగా తెలంగాణ
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల
- నియోజకవర్గంలో జోరుగా ప్రచారం

..3, లోపలిపేజీల్లో